**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 22 మార్చి 2025 పేజీలు : 4 వేల : 2.00


## సీఎం చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు



పంచాయతీరాజ్ శాఖ పరిధిలో కారుణ్య నియామకాల ద్వారా 27 మందిని జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లు, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పనిచేసిన పీఆర్ ఉద్యోగులు మరణించగా, వారి వారసులు చాన్నాళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యాన ప్రస్తుతం ప్రభుత్వం అవకాశం కల్పించగా హైదరాబాద్ రవీంద్రభారతిలో వీరికి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగపద్మజ నేతృత్వాన హైదరాబాద్ వెళ్లారు.

## తెలంగాణలో పలు చోట్ల వడగండ్ల వాన
## మరో రెండు రోజులు అలర్ట్




తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ లోని పలు ప్రాంతాల్లో ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన పడుతోంది. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో వడగండ్ల వాన పడుతోంది. ధర్మపురి మండలంలో గాలి దుమారం, వడగండ్లతో కూడిన వర్షం కురుస్తోంది. నేరేల్ల, తుమ్మేనాల, ధర్మపురి, తిమ్మాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో వర్షం పడుతోంది. వడంగండ్ల వానకు పలు చోట్ల మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో భారీ వర్షం పడుతోంది. రానున్నరెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా వడగండ్ల వానలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాలు, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గంటకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్ల వాన కురిసే అవకాశం ఉంది.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అగ్నిప్రమాదం.. భారీగా నోట్ల కట్టలు...




ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.. ఈ ప్రమాదంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ క్రమంలో ఆయనను మరొక హైకోర్టుకు బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం. ప్రమాదం జరిగిన సమయంలో ఆయన ఇంట్లో లేరని సమాచారం. ప్రమాదం గురించి ఆయన కుటుంబసభ్యులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా.. ఘటనాస్థలికి చేరుకొని మంటలు అదుపులోకి తెచ్చారు. జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు దొరికాయని.. అవి లెక్కల్లో చూపని డబ్బుగా గుర్తించామని తెలిపారు పోలీసులు. ఈ విషయంపై పై అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు పోలీసులు. ఈ ఘటనపై స్పందించిన చీఫ్ జస్టిస్ కొలీజియం సమావేశానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో జస్టిస్ వర్మను వెంటనే బదిలీ చేయాలని కొలీజియం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయనను ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఢిల్లీ హైకోర్టు నుండి అలహాబాద్ కి బదిలీ చేయాలని నిర్ణయించింది కొలీజియం. ఆయన అలహాబాద్ నుంచి 2021 అక్టోబర్‌లో ఢిల్లీ హైకోర్టుకు మారినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను బదిలీతో వదిలేయకూడదని.. ఇది న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసే ఘటన అని పేర్కొంది కొలీజియం. జస్టిస్ వర్మ రాజీనామా చేయాలని.. అందుకు నిరాకరిస్తే పార్లమెంటు ద్వారా ఆయనను తొలగించే దిశగా నిర్ణయం తీసుకోవాలని చీఫ్ జస్టిస్ ను కోరింది కొలీజియం.

## కెసిఆర్ అవినీతి, అక్రమాలపై సర్కార్ దర్యాప్తు చేపట్టాలి

**–కాంగ్రెస్ పోరు బాటలో సిద్ధిపేట డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి...**



**గజ్వేల్ మార్చు 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండని, అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఆయనను గవర్నర్ వెంటనే బర్తరఫ్ చేయాలని కోరారు. పోరు బాటలో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా కోడకండ్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట కలెక్టరేట్ నుండి ప్రారంభమైన పోరుబాట ర్యాలీ గవర్నర్ కార్యాలయం వరకు ఉంటుందని, అయితే ప్రజా సమస్యలు పట్టని, మల్లన్న సాగర్ నిర్వాసితులను నిండా ముంచిన కెసిఆర్ కు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా భారీ కార్యకర్తల ర్యాలీతో పోరుబాట చేపట్టినట్లు స్పష్టం చేశారు. మల్లన్న సాగర్, కొ%శీ%డ పోచమ్మ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తకుండా కెసిఆర్ తప్పించుకు తిరుగుతున్నట్లు ఎద్దేవా చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలను ఆదర్శ కాలనీ అన్న కెసిఆర్, హరీష్ రావు అక్రమాల ఫలితంగా జనం చస్తే బొంద పెట్టేందుకు కూడా స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలపై మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాయగా, మరి వారి సమస్యలు అసెంబ్లీలో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చి కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు దోచిపెట్టిండని తెలిపారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావులకు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గానికి కెసిఆర్ రూ 100 కోట్ల రుణమాఫీ చేయగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రు 237 కోట్ల రుణ మాఫీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు అంజి యాదవ్, జంగం రమేష్ గౌడ్, ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, అస్గర్, అజహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలింగాపూర్ లో 19 రోజులపాటు చేపట్టిన
## రిలే నిరాహార దీక్ష విరమణ



**ఇల్లంతకుంట మార్చి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో రంగనాయక సాగర్ 11/6 కాలువ నిర్మాణం చేపట్టాలని గత 19 రోజులు గా రిలే నిరాహార దీక్ష ను శుక్రవారం రోజున మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి ఆదేశాల మేరకు మరియు ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండల తాసిల్దార్ మహమ్మద్ ఫారుక్ దీక్ష శిబిరానికి సందర్శించి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రెండు మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని రైతులు దీక్ష విరమించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 19 రోజులుగా దీక్ష చేస్తున్న ఎవరు పట్టించుకోలేదని ఇప్పటికైనా పట్టించుకున్నందుకు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తూ ఇచ్చిన మాట ప్రకారం త్వరలో పనులు ప్రారంభించకుంటే తిరిగి తాసిల్దార్ కార్యాలయం ముందు దీక్ష చేస్తామని రైతులు అన్నారు. అదేవిధంగా పెద్ద లింగాపూర్ మెట్ట ప్రాంతంలో ఎండిపోయిన వరి చేన్లను పరిశీలించి రైతులకు నష్టపరిహారం ఇయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ సీతారాం,ఆర్ఐ షఫీ,రైతులు అమ్ములు అశోక్ గన్నేరం నర్సయ్య,పయ్యావుల బాలయ్య,గాదే మధు,కరికే నవీన్,మహిళా రైతులు లక్ష్మి,అనిత,రేనా,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ నరసయ్యకు వినతి పత్రం అందజేత



**గజ్వేల్ మార్చు 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి ప్రజ్ఞాపూర్ లో నీటి సమస్య తీవ్రంగా ఉండడం వల్ల బి ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య కు నీటి సమస్య త్వరగా పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మర్కంటి కనకయ్య , నాలుగో వార్డ్ అధ్యక్షుడు ఎక్కల దేవి కనకరాజు యాదవ్, 16 వార్డ్ అధ్యక్షులు డాకని బిక్షపతి, నాయకులు మన్నే వెంకటేష్, సాయిబాబా, కుర్రే మహేందర్ రెడ్డి, ఎల్ల శ్రీనివాస్ , విట్టల్ , కోపరేట్ డైరెక్టర్ మల్లేశం గౌడ్, తుమ్మ శ్రీనివాస్, డాక్టర్ రాజు, క్యాసారం కృష్ణ, ఉపేందర్, ప్రభు, షరీఫ్, యాకూబ్, బాల్రాజ్, సురేష్, రామచంద్రం, కిషన్ తదితరులు పాల్గొన్నారు


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## గజ్వేల్ లో ప్రశాంతంగా
## పదవ తరగతి పరీక్షలు ప్రారంభం




**గజ్వేల్ మార్చి 21,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయి కాగా పరీక్షలకు అని ఏర్పాట్లు చేసిన అధికారులు,పోలీసుల పహారాలో పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి, నిర్భయంగా పరీక్షలు రాసి పరీక్షల్లో ప్రశ్నలకు జవాబులు క్షుణ్ణంగా రాయాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## వేములవాడ పట్టణ మదీన మజీద్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో రోజా దరోకి దావత్



**వేములవాడ మార్చి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రంజాన్ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ మదిన మజీద్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 8 మస్జిదుల ముస్లిం సోదరులకు రోజా దరోకి దావత్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ దావత్ కి వచ్చిన ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో వివిధ మజీద్ కమిటీల పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్షలు బాగా రాయండి అని విద్యార్థులను కోరిన జిల్లా కలెక్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం రోజు భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ భువనగిరిలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. అన్ని గదులను కలెక్టర్ కలియ తిరుగుతూ ఎలక్ట్రిసిటీ , తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు ఇచ్చి...సజావుగా అన్ని పరీక్షలు జరిగేలా మానటరింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ , వెంకటరమణ , రాము తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికం...



**–రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్..**

**ఇల్లంతకుంట మార్చి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన బి.శ్రీనివాస్ శుక్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఏఎస్ఐకు పదోన్నతి చిహ్నం స్టార్ ను ఎస్పీ ఏఎస్ఐ భుజాలపై అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం సేకరించే విధంగా ఉండాలని సూచించారు. సమస్యలు తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలాలకు చేరుకొని బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యునికి ఆర్థిక సాయం



**–మాతృమూర్తి మృతి చెందడంతో ప్రెస్ క్లబ్ అండ...**
**–ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్...**
**వేములవాడ మార్చి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ (143 ) ప్రెస్ క్లబ్ సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ప్రెస్ క్లబ్ సభ్యులకి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫిక్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుడు హరీష్ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని, యూనియన్ తరపున అతనికి అన్ని విధాల అండగా ఉంటామని, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ తరఫున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య,ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒరగంటి విష్ణు, ప్రచార కార్యదర్శి దెబ్బట్టి ప్రవీణ్ , సోహైల్, రియాజ్ శ్యామ్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బీబీనగర్ తహశీల్దార్ ను సస్పెండ్ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**–ఖాళీ స్థలానికి పాసు పుస్తకం జారీచేసిన తహశీల్దార్ శ్రీధర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో ఖాళీగా ఉన్న స్థలానికి పాసుబుక్. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ జారీచేసిన తహశీల్దార్ శ్రీధర్.తహశీల్దార్ శ్రీధర్ ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చెసిన యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు. అలాగే రెవెన్యూ అధికారులు తప్పిదాలు చేస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్ హనుమంతరావు.

## ఓకే దేశం ఓకే ఎన్నికపై బిజెపి వర్క్ షాప్....



**,చందుర్తి మండలం, మార్చి 21. (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
చందుర్తి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజయెందర్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై ఆ పార్టీ శ్రేణులతో వర్క్ షాప్ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా వ్యయం తగ్గి పరిపాలన సామర్థ్యం పెరుగుతుందని ఓటర్ అలసట తగ్గి మెరుగైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాకేష్,మండల కన్వీనర్ పెరుక గంగరాజు,కోకన్వీనర్లు షిరిడి మల్లేశం, పరుశరాములు,నాయకులు హన్మయ్య చారి, చింతకుంట సాగర్, చింతకుంట గంగాధర్, చింతకుంట శ్రీనివాస్, లోకోజు సతీష్, మట్కాము మల్లేశం, నరేష్ మోత్కుపల్లి రాజశేఖర్ సుధాకర్ పతిపాక శ్రీనివాస్, కమలాకర్,చిర్రం తిరుపతి, సిరికొండ తిరుపతి, లింగారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ని కలిసిన టీ యు డబ్ల్యూ జే హెచ్ 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా



**ఇల్లంతకుంట మార్చి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఇల్లంతకుంట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొల్లం పరుశురాం శుక్రవారం రోజున జిల్లా నూతన ఎస్పి మహేష్ బి గీతే ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా లాయక్ పాషా ఎస్పీతో మాట్లాడుతూ జిల్లాలోని శాంతి భద్రతల గురించి చర్చించడం జరిగిందన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు సంఘం



**రాజన్న సిరిసిల్ల మార్చి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి మహేష్ గీత సాహెబ్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెంజు అధ్యక్షులు యిరుకుల ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ జి సాహెబ్ కు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులకు పోలీసులకు అవినాభావ సంబంధం ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల పలు సమస్యల తో పాటు వివిధ అంశాల ను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల్ల గట్టుతోపాటు వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి ఘన స్వాగతం పలికిన రాజగౌడ్



**గజ్వేల్ మార్చు 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర కార్యక్రమం శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది పాదయాత్ర గజ్వేల్ చేరుకున్న సందర్భంగా స్థానిక రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షుడు రాజగౌడ్ ఆధ్వర్యంలో నర్సిరెడ్డి కి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా రాజగౌడ్ మాట్లాడుతూ నర్సారెడ్డి చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర విజయవంతం కావాలని రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి నర్సిరెడ్డి కి ఘన స్వాగతం పలకడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గౌడ సంఘం నాయకులు జంగం రమేష్ గౌడ్, రేగొండ గౌడ్, నక్క రాములు గౌడ్, బలరాం గౌడ్, పంజాల రాజు గౌడ్, జంగం వెంకట్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను అందరు గౌరవించాలి..



**ఇల్లంతకుంట మార్చి 21 (మనబీవార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో జిల్లా సంక్షేమ శాఖ వయోవృద్ధుల సమావేశం శుక్రవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మిరాజం హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క వయోవృద్ధుడు వారికి ఉన్న హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే వారి సంతానం కానీ వారసులు కానీ నిర్లక్ష్యం చేసినట్లయితే వారిపైన రెవెన్యూ డివిజనల్ అధికారి వారి ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్ కు గాని కలెక్టర్ వారి ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్ కు గాని ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అలాగే గౌరవంగా బతికే హక్కు,అవకాశం మంచి ఆహారము,వసతి దుస్తులు పొందే హక్కు ఉంటాయని వివరించడం జరిగింది. అలాగే వైద్యపరమైన సహాయము,విశ్రాంతి పొందే హక్కు,ఆస్తులను కలిగి ఉండే హక్కు మొదలైన వయోవృద్ధులకు ఉన్నటువంటి హక్కుల గురించి వివరించడం జరిగింది. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న వివిధ సేవలను,ప్రీ స్కూల్ విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరిగింది. విద్యార్థుల ప్రగతి పట్ల సంతోషం వ్యక్తపరచడం జరిగింది. ఆటపాటలతో పిల్లలకి మంచి విద్యాబోధన అందిస్తున్న అంగన్వాడి టీచర్ విజయను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కోఆర్డినేటర్ రోజా,జెండర్ స్పెషలిస్ట్ దేవిక,సూపర్వైజర్ సూర్య కళ,మల్లారెడ్డి వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో గొడవ పడిన వీడియోలు ప్రస్తుతం వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తప్పవు



**–వేములవాడ దర్గా కు తలం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకి సంబంధించినది:వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.....**
**వేములవాడ మార్చి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సీఐ మాట్లాడుతూ వేములవాడ దేవస్థానంలోని దర్గాకు తాళం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకి సంబంధించినది కానీ కొంత మంది ఈ మధ్యే జరిగింది అంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో అవాస్తవం,గతంలో జరిగిన సన్నివేశాన్ని ప్రస్తుతం జరిగినట్టుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ, తప్పుదోవ పట్టిస్తున్నారని,వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూర్తి సమాచారం తెలుసుకోకుండా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని,ప్రజలు సోషల్ మీడియా వేదికగా వచ్చే అవస్తవాలు నమ్మవద్దని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



**-సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం...**

**(బూర్గంపాడు/ మనవార్త, 21 మార్చి,25)**

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. సిఐటియూ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.సిఐటియు ఆధ్వర్యంలో ప్లేకార్డ్స్ తో తెలియజేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పి.ఎ ఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు 24 గంటలు వైద్య సేవలలో ఆశా వర్క ర్లు పనిచేస్తున్నారని కోవిడ్ సమయంలోను అంటు వ్యాధులను సైతం లెక్కచేయకుండా ఆశాలు వైద్య సేవలు అందించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లచేత అనేక రకమైన పనులు,ఇంటింటి సర్వేలు చేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఆశాలు పనిచేస్తున్న శ్రమకు తగ్గ పారితోషకం ఇవ్వటం లేదన్నారు. ఇక నైనా ప్రభుత్వాలు ఆశా వర్కర్లు చేస్తున్న శ్రమకి తగ్గ పారితోషికాన్ని ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మెడికల్ ఆఫీసర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ గుంటక కృష్ణ, ఆశావర్కర్లు బుచ్చమ్మ, తారా,దేవి, పండగ చిట్టెమ్మ, వీ. కళావతి, బి భారతి, ఎం నాగమణి,బాయమ్మ, కే కృష్ణవేణి, జె ప్రమీల. గండూరి తిరుపతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి



**-శంకరపట్నంలో విషాదం..**

**-శోకసంద్రంలో కుటుంబం...**

**శంకరపట్నం:మార్చి21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ద్విచక్ర వాహనాన్ని లారీ ఎదురుగా ఢీకొనడంతో అక్కడికక్కడే తండ్రి కొడుకులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..శంకరపట్నం మండలం మక్త గ్రామానికి చెందిన షేక్ అజీమ్(35) తన కుమారుడు రెహమాన్(11) తండ్రి కొడుకులు శుక్రవారం ఇద్దరు కేశవపట్నంలో ఇఫ్తార్ విందు కోసం కిరాణా సమానం కొనుగోలు చేసి ద్విచక్ర వాహనం మీద తిరిగి వారి స్వగ్రామం మక్త కు వస్తుండగా కేశవపట్నం రహదారిపై బస్టాండ్ ఎదురుగా కరీంనగర్ వైపు వెళు _న్న లారీ వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా అతివేగంగా ఢీకొట్టింది. దీంతో తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందగా.. ద్విచక్ర వాహనం మీద రోడ్డు పక్కన ఉన్న మెట్పల్లి గ్రామానికి చెందిన మాందాడి శ్రీనివాస్ రెడ్డి(38) తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈఏంటి గూడూరి సతీష్ రెడ్డి,పైలట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుర్తు తెలియని స్త్రీ మృతదేహం లభ్యం



**మార్చి 21 మన వార్త ప్రతినిధి**

వెల్దండ మండలం రాగాయిపల్లి గ్రామం దగ్గర జాతీయ రహదారి పై సుమారు నిన్న రాత్రి ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక గుర్తు తెలియని మహిళా మరణించింది ఆమె వయస్సు అందజ 55- 60 మద్య వయస్సు.వంకాయ రంగుగల నైటీ ధరించింది.చూచుటకు మతిస్థిమితం సరిగా లెక్క భిక్షాటనచేస్తూతిరుగుతున్నట్టు కనబడుచున్నది..ఇట్టి మహిళ ను ఎవరైనా గుర్తుపట్టినట్లు అయితే ఈ కిందకి ఫోన్ నెంబర్లకు సమాచారం ఎవ్వగలారు...

# ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు..



**జమ్మికుంట, మార్చి 21( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండల వ్యాప్తంగా పదో తరగతి వరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.జమ్మికుంట లో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.1048 మంది విద్యార్థులకు గాను ఇద్దరు పరీక్షకు గైహాజరయ్యారు.అదే విధంగా పరీక్షలు ప్రారంభం నుంచి ముగిసే వరకు పరీక్ష కేంద్రాల వద్ద సీఐ వరంగంటి రవి ప్రశాంత వాతావరణం ఏర్పాటు తెలిపారు. ఈ మేరకు ఆయన వివిధ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా చేశామన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ విధించామని, జిరాక్స్ సెంటర్లు మూసివేసామన్నారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుగా కాకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల విషయంలో పిల్లలను ఎలాంటి ఇబ్బందులు కాకుండా అరగంట ముందే పరీక్ష కేంద్రానికి తల్లిదండ్రులు తీసుకురావాలని సూచించారు. ఎం ఇ ఓ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేవిధంగా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

# ఏకరూప దస్తులను సకాలంలో అందించాలి



**వాజేడు మార్చి 21 మనవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే విద్యార్థులకు పంపిణీ చేయబడిన ఏకరూప దుస్తులను కుట్టి సకాలంలో అందించాలని శు క్రవారం రోజున స్వయం సహాయక సంఘ సభ్యులతో వాజేడు మండల ఎంఈఓ వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని 51 పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరమునకు సంబంధించిన ఏక రూప దుస్తులకు సంబంధించిన వస్త్రాలు వచ్చాయని ఈ వస్త్రాలను నాణ్యతతో కుట్టి సకాలంలో సంబంధిత పాఠశాలలో అందజేయాలని వెంకటేశ్వరరావు అన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు నాణ్యతతో కుట్టి విద్యార్థులకు అందించి ప్రభుత్వం తమపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల, మార్చి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగంలో పని చేసి మరణించిన వారి వారసులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన సిరిగిరి నర్సింహులు అనే ఉద్యోగి అనారోగ్య కారణాలతో 2020 సంవత్సరంలో మరణించగా, వారి కుమారుడు సిరిగిరి రాజుకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అలాగే అదే విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన నగునూరి నాంపల్లి అనారోగ్య కారణాలతో 2023 సంవత్సరంలో మరణించగా అతని భార్య నగునూరి లత కు ఉద్యోగ నియామక పత్రం కలెక్టర్ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండగా, ఈరోజు నియామక పత్రాలను అందజేసినందుకు ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

సిరిసిల్ల జిల్లా చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్లను నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష శాఖ, సంక్షేమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు అందించిన ఆర్డర్ల వస్త్ర ఉత్పత్తిని నిర్ణీత సమయంలో పూర్తిచేసి సప్లై చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి సంబంధిత ఆర్డర్ ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటాయించడం జరిగిందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద చీరల పంపిణీ కోసం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు వచ్చిన ఆర్డర్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో గడువులోగా ఉత్పత్తి చేసి సప్లై చేయాలని అన్నారు.ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారి రాఘవరావు, టెస్కో ప్రతినిధి శంకరయ్య,వస్త్ర పరిశ్రమ వ్యాపారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ప్రజల కలను నెరవేర్చబోతున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ కి ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదాలు



**మార్చి 21 మన వార్తా ప్రతినిది-బిజెపి నేత, జాతీయ బీసి కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి...**

**-గద్వాల్ డోర్నకల్ రైల్వే అంచనా బడ్జెట్ రూ. 5,330 కోట్లు...**

**-గద్వాల్-డోర్నకల్ మధ్య రైల్వే లైన్ భూ సర్వే పూర్తయింది...**

రైల్వే లైన్ భూ సేకరణకు రూ.5,330 కోట్లు అవసరం అవుతాయని సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే కేంద్రానికి నివేదిక అందించింది.ఈ లైన్ పొడవు 296 కి.మీ కాగా.. గద్వాల్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, దేవరకొండ, సూర్యాపేట, మీదుగా డోర్నకల్ చేరనుంది.ఢిల్లీ నుంచి సౌత్ ఇండియాలోని చెన్నై, తిరుపతి,తిరువనంతపురం వంటి ముఖ్య పట్టణాలకు వెళ్లవచ్చు.బిజెపి నేత, జాతీయ బీసి కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం

**ఇల్లంతకుంట మార్చి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై అసత్య ప్రచారం చేస్తే ఊరుకోబోమని బి.ఆర్.ఎస్ నాయకులను హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం,బిసి సెల్ అధ్యక్షుడు ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండి జమాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద అసత్య ప్రచారం చేస్తున్నారని బి.ఆర్.ఎస్ నాయకులు పబ్బం గడపడానికి మాత్రమే పనిచేస్తారని నిన్న మొన్న జరిగిన చిన్న చిన్న సమస్యలను పెద్ద సమస్యలుగా చేసి చూపించుకుంటూ ఎమ్మెల్యే అయిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూన్నారు అని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి అవినీతి చేయకుండా ప్రజాసేవే చేయడమే ఆయన జీవిత లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తే ఆయన మీద బురద జల్లెందుకు చూస్తున్నారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారి మీద అబండాలు వేసుకుంటూ తన అవినీతి ఎక్కడ బయట పడుతుందో అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీద నిందలు వేయడం మానుకోండి అని అన్నారు.మానుకోకుంటే రాబోయే రోజులలో బి.ఆర్.ఎస్ పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.అవినీతికి పాల్పడిన వ్యక్తులు ఎవరైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతి గౌడ్,వీరేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్,ఎలుక అనిల్ కుమార్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తపెల్లి బాబు,బంగారి ఆంజనేయులు గూడా ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జైపాల్ రెడ్డి పై అభిమానం చాటుకున్న తన వీరాభిమాని వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ మార్చి 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి పై అభిమానం చాటుకున్న

ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ జైపాల్ అన్న దర్శనం అనంతరం గొప్ప మనసుతో ప్రేమాభిమానంతో సంకల్ప మండపంలో శాలువతో ఘనంగా సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్ నరేష్ ది చాలా ఒక పేద కుటుంబం అయినా 2011 నుండి కొత్త జైపాలన్న మీద ప్రేమాభిమానంతో అన్నా అడుగుజాడల్లో ఎప్పటికీ ఉంటున్నాడు. శుక్రవారం రోజున వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన జైపాల్ అన్న వెంట ఉన్నారు.జైపాలన్న ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తొందరలోనే మంచి పదవిలో అన్న ఉండాలని ఆ వేములవాడ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్పూర్తిగా కోరుకుంటున్న మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్.అలాగే మిత్ర మండలి సభ్యులు కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నా ఓదెల నరేష్.

# క్రీడలు యువతకు ఎంతో అవసరం...



**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్ రెడ్డి..**

**ఇల్లంతకుంట మార్చి 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ సభ్యులకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్ రెడ్డి తన వంతు సహాయంగా 6వేల రూపాయల నగదును అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి, మంచి ఆరోగ్యానికి దోహదపడతాయని అయినా అన్నారు.యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఆయన సూచించారు.ఇలాంటి పోటీలతో యువతలోని నైపుణ్యం బయటకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని స్వామి,తిప్పారపు శ్రావణ్, వజ్జెపెల్లి శ్రీకాంత్,చిమ్మరగొట్టు శ్రీనివాస్ క్రీడాకారులు,యువజన సంఘాల నాయకులు,ఆయా గ్రామాల క్రీడాకారులు,ఆయా గ్రామాల ప్రజలు,యువకులు,స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించలన



**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు మార్చి 21 మనవార్త**

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు.పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికపదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించలని ఎవ్వరిని అనుమతించవద్దని,పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.మొదటి రోజు సెంటర్లో విద్యార్థులు పూర్తి గా హాజరు, తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపర్డెంట్ వజ తిరుపతి మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగ ఝాన్సీని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ వెంటనే పెంచాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి దివ్యాంగులు అంటే చిన్న చూప..**

**- పెన్షన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తాం..**

**- టీజీడీజెఎసి గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్..**

**గజ్వేల్ మార్చు 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.4016 పెన్షన్ ను రూ. 6016 కు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దివ్యాంగులు అంటే ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట నిలబెట్టుకొని దివ్యాంగులకు పెన్షన్ పెంచడం జరిగింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్ ను పెంచకుండా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు పింఛన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిజిడిజెఎసి గౌరవ సలహాదారులు బొంగోని శ్రీశైలం, ఉపాధ్యక్షులు కేమ్మసారం అశోక్, అరికెలా సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య, కోశాధికారి గూడూరు బాబు మహిళా విభాగం అధ్యక్షులు లావుద్య సరిత, ప్రధాన కార్యదర్శి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# అందుకే మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి




**- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు...**

**జమ్మికుంట, మార్చి 21( మన వార్త ప్రతినిధి):** విలాసాగర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సారథ్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి వెళ్లకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర?ంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, ఎంపీడీఓ బీమేష్, జమ్మికుంట సీఐ వరగంటి రవి, డాక్టర్ రాజేష్, డాక్టర్ హీమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితీ కార్యదర్శి విష్ణు, ఏ ఎన్ ఎం లు సౌందర్య, హైమావతి, మనోవికాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, రాజమ్మ, రాజేశ్వరి, సువర్ణ, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల బీజేపీకి చిత్తశుద్ధికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం



**-కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగాన్ని పట్టించుకోవడం లేదు...**

**-అగ్రికల్చర్ గ్రాంట్స్ పై లోక్ సభలో మాట్లాడిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సబ్కే సాత్ సబ్ కా వికాస్ , అచ్చే దిన్ ఆనే వాలే హై , వికసిత భారత్ , ఆత్మ నిర్భర భారత్ , ఘర్ ఘర్ రోజ్ గార్ అని నినాదాలు చేసే కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకోవడం లేదు. దేశంలో 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. 60 శాతం రైతాంగానికి బడ్జెట్లో 3.8 శాతం కేటాయించారు. 2024 25 లో 1.41 లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే దాన్ని 1.37 లక్షల కోట్లకు తగ్గించారు. దేశంలో ఉన్న రైతులు కనపడటం లేదా కార్పొరేట్ స్నేహితులే కనపడుతున్నారా.కార్పొరేట్లకు 3 లక్షల కోట్ల రుణమాఫీ చేశారు. పదేళ్లలో రైతులకు ఎన్ని లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రైతుల గురించి ఆలోచించే సమయం లేదా.పంటలకు మద్దతు ధర , ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులు అమలు చేయడం లేదన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకి 22.9 శాతం నిధులు తగ్గించారు. కాంగ్రెస్ రైతుల పక్షాన ఉందన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో 60 వేల కోట్ల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు.తెలంగాణలో 22.35 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. బడ్జెట్లో 20 శాతం నిధులు రైతుల కోసం తెలంగాణలో ఖర్చు చేస్తున్నాం. తెలంగాణలో రైతుల కోసం ఖర్చు చేసేది కేంద్రంలో రైతుల కోసం ఖర్చు చేసే నిధులను బేరీజు వేయాలి. ఎకరానికి రైతు భరోసా కింద 12 వేల రూపాయలు రైతులకు అందజేస్తున్నాం. క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల 40 లక్షల ఎకరాల్లో పంట సాగు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా చిన్న , సన్నకారు రైతులకు రుణమాఫీ చేయాలి. దేశంలో నీటిపారుదల ప్రాజెక్ట్ ఎంపీ నిధులను పెంచాలన్నారు.రైతులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ పారదర్శకంగా అందజేయాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపనపడే హైటెక్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ చాంద్ పాషా....



**వేములవాడ మార్చి 21 ( మనవార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**నేటి సమాజంలో స్వంత పనులకు ఇచ్చే సమయం ఇతరులు గురించి ఇవ్వడం చాలా అరుదు కానీ తన పనులకంటే ఇతరులకు సేవ చేయడంలో చాలా ఆనందంగా ఉందని అంటున్నారు సంగారెడ్డి జిల్లా హైటెక్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ చాంద్ పాషా. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపన పడి ఎక్కడ ఎవరికి ఆపద వచ్చినా తను ఉన్న అంటూ తన వంతు సాయం చేస్తుంటాడు. ప్రజా సేవలో నిమగ్నమై అనేక విధాలుగా సహాయం అందిస్తున్నాడు. ఇప్పటికే నిరుపేదలకు బియ్యం, బట్టలు మరియు కొంత డబ్బులు ఇచ్చి వారికి సహాయం అందిస్తున్నాడు. సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెరువు, సంగారెడ్డి, సదాశివపేట ఇలా అనేక ప్రాంతాలలో దాదాపు 2వేల మందికి పైగా నిరాశ్రయులను ఆదుకుంటున్నారు. తనతో పాటు తన స్నేహితుడు అబ్దుల్ మనన్ కూడా చాంద్ పాషా చేసే సహాయంలో ఆయన కూడా పాలు పంచుకుంటున్నారు. ఒక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా ఉండి ప్రజలకు సేవ చెయ్యడం చిన్న విషయమేమీ కాదు... నిరంతరం ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తున్న చాంద్ పాషా కి లబ్దిపోందిన వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇప్పటికే అనేకమందికి సహాయం చేసిన చాంద్ పాషా ఇంకా ముందుముందు అనేక కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విధంగా సహాయం చేస్తూంటే కొందరికి నచ్చక అసూయ పడుతున్నారు అని చాంద్ పాషా అన్నారు. అంతే కాకుండా ప్రజా క్షేత్రంలో ఉండి నిత్యం అధికార ప్రతినిధులను నిలదీస్తున్నారు.

# మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి



**ములుగు మార్చి 21 మనవార్త**

సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది.జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ,వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని,తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి,ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు,ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ,వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు.ఈ దిశగా పోలీస్,ఎక్సయిజ్,రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు.విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టికి వస్తె వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపాలని,మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రోబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్ల దొంగల అరెస్ట్...




**-అలా చేస్తూ దొరికిపోయిన దొంగలు..**

**-వివరాలు వెల్లడించిన ఏసిపి...**

**శంకరపట్నం:మార్చి21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలో విద్యుత్ మోటర్లను దొంగలించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.శుక్రవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి వివరాలు వెల్లడించారు.శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన ఏ-1 నిందితుడు ఎండి అఫ్రోజ్ (20) ఏ-2నిందితుడు బిజిలి శ్రీను(21) ఏ -3 నిందితుడు కంపెల్లి అనిల్(19) ఈ ముగ్గురు జల్సాలకు అలవాటు పడి డబ్బులు సంపాదించడానికి శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు తమ వ్యవసాయ బావిల వద్ద మరియు ఎస్సారెస్పీ కాలువలకు సాగునీటి కోసం పెట్టుకున్న కరెంటు మోటర్లు, వైర్లు రాత్రి వేళలో ఎవరు లేని సమయంలో దొంగిలించి వాటిని అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తుంటారని తెలిపారు.ఈనెల 21న వీరు దొంగిలించిన మోటర్లు బిజిలి శ్రీను ఇంటివద్ద ఉండగా నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా అక్కడ ఆరు విద్యుత్ మోటార్లు మరియు అమ్మడానికి తీసుకొని పోతున్న ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్,కేశవపట్నం ఎస్ఐ కొత్తపెల్లి రవి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.